BHARATH SAMACHAR DIGITAL

9, మార్చి 2026, సోమవారం భారత్ సమాచార్

ముత్యాలమ్మ సన్నిధిలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మొక్కులు



భారత్ సమాచార్.నెట్, సంగారెడ్డి జిల్లా : గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. ఈ విజయానికి కృతజ్ఞతగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులోని బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం 22 వార్డులకు గాను 15 వార్డులను కైవసం చేసుకుని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను దక్కించుకుంది. అలాగే మండలంలోని 8 గ్రామ పంచాయతీల్లో 4 చోట్ల ఘనవిజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల మద్దతు, అమ్మవారి ఆశీస్సులతోనే ఈ విజయం సాధ్యమైందని, మున్సిపాలిటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, సిజిఆర్ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar